స్వయంభు

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము

కాణిపాకం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఆహ్వాన పత్రిక



## బ్రహ్మోత్సవములు - 2024

**07-09-2024 నుండి 27-09-2024 వరకు**

email:kanipakam_eo@yahoo.com

www.srikanipakadevasthanam.org

శ్రీరస్తు    శుభమస్తు    అవిఘ్నమస్తు

## "స్వయంభు"

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానము

**కాణిపాకం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్**

**స్వస్తిశ్రీ శ్రీ క్రోధి నామ సంవత్సర బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక**

## బ్రహ్మోత్సవములు : 07-09-2024 నుండి 27-09-2024 వరకు



**" శ్రీ మహా గణాధిపతయే నమః"**

శ్లో॥ సర్వ విఘ్నహరం దేవం సర్వ విఘ్న వివర్జితమ్ !
సర్వ సిద్ధి ప్రదాతారం వందేహం గణనాయకమ్ !!

భక్తులారా !!

చరాచర జగత్తు నందు సృష్టి స్థితి లయంబు లొనరిస్తూ ముల్లోకములకు అధిపతియైనటువంటి శ్రీ మహాగణపతి ముప్పై మూడు కోట్ల దేవతలలోనూ ప్రథమారాధ్యుడు అనగా ప్రప్రథమముగా ఆరాధింప తగిన అగ్రపూజ్యుడు, ఏ పని మొదలు పెట్టినా ఆ పనిని నిర్విఘ్నంగా, విజయవంతంగా నెరవేరటానికి మొదటగా గణపతిని పూజించి మొదలు పెట్టడం సంప్రదాయం మరియు ఆనవాయితీ. సకల విధ భక్తకోటికి కోరిన వెంటనే సత్వరం కోర్కెలు తీర్చే వరసిద్ధి వినాయకుడు సమస్త విఘ్నములనూ హరింప చేసే విఘ్నేశ్వరుడు సమస్త విద్యలనూ ప్రసాదించే విద్యాగణపతి, అష్టైశ్వర్యములనూ అనుగ్రహించే లక్ష్మీ గణపతి అయినటువంటి శ్రీ వినాయక స్వామివారు కాణిపాక క్షేత్రము నందు భక్తులమనోభీష్టములు నెరవేర్చుటకు స్వయంభువుగా ఉద్భవించి "స్వయంభు" శ్రీ వరసిద్ధి వినాయకుడుగా పిలవబడుచున్నారు. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి ప్రతి సంవత్సరము వినాయక చవితి మొదలు 21 రోజులు బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవముగా నిర్వహించబడును.

సదరు వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా ఈ సంవత్సరము అనగా స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధినామ సంవత్సర భాద్రపద శుద్ధ చతుర్థి 'వినాయక చవితి' మొదలు 21 రోజులు అనగా తేది. 07-09-2024 సోమవారం శ్రీకాణిపాక విఘ్నేశ్వర యువజన సంఘం వారిచే పుష్పకావళ్ళు సమర్పణతో ప్రారంభమై తేది. 27-09-2024 శుక్రవారం తెప్పోత్సవముతో ముగియును. స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు మరియు ప్రత్యేక ఉత్సవములు అంగరంగ వైభవముగా నిర్వహించుటకు శ్రీ భగవదాజ్ఞ అయినది. కావున శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమములు దేవస్థానము మరియు ఉభయదారులు వారిచే ఈ క్రింది విధముగా నిర్వహించబడును.

| తేది | వారము | జరుగు కాలము | ఉత్సవ వివరములు | ఉభయదారులు |
|---|---|---|---|---|
| 07-09-2024 | శనివారము<br>వినాయక చవితి | ఉదయం<br>రాత్రి | అభిషేకం<br>గ్రామోత్సవము | శ్రీ గాలి మునస్వామి నాయుడు, కాకర్లవారిపల్లె వారిచే |
| | | సాయంత్రం | పుష్పకావళ్ళు సమర్పణ | శ్రీకాణిపాక విఘ్నేశ్వర యువజన సంఘం వారిచే |
| 08-09-2024 | ఆదివారము | ఉదయం | ధ్వజారోహణము<br>స్వాతి నక్షత్రయుక్త శుభ తులా లగ్న మందు ఉ॥ 9 నుండి 10 గం॥ల మధ్య | దేవస్థానం వారిచే |
| | | పగలు | అభిషేకం | కాణిపాకం, అగరంపల్లె, కారకాంపల్లె, వడ్రాంపల్లె, తిరువణం పల్లె, గ్రామాదుల శీర్‌కరుణీక వంశస్థులు. |
| | | రాత్రి | హంస వాహనము | |
| 09-09-2024 | సోమవారము | పగలు | అభిషేకం<br>నెమలి వాహనము | కాణిపాకం, చినకాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరగుంట, కురప్పల్లి, గ్రామాదుల రెడ్డి వంశస్థులు. |
| | | రాత్రి | బంగారు నెమలి వాహనము | |
| 10-09-2024 | మంగళవారము | పగలు | అభిషేకం | కాణిపాకం, తిరువణంపల్లె, అగరంపల్లె, కాణిపాక పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె గ్రామాదుల విశ్వకర్మ వంశస్థులు. |
| | | రాత్రి | మూషిక వాహనము | |

| | | | | |
|---|---|---|---|---|
| 11-09-2024 | బుధవారము | పగలు | అభిషేకం,<br>బంగారు చిన్న శేషవాహనము | కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె,<br>మిట్టఇండ్లు, కొత్తపల్లె,అడపగుండ్లపల్లె,<br>44 బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె,<br>చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మ వంశస్థులు. |
| | | రాత్రి | బంగారు పెద్ద శేషవాహనము | |
| 12-09-2024 | గురువారము | పగలు | అభిషేకం<br>చిలుక వాహనము | కాణిపాకం ఆర్యవైశ్యులు |
| | | రాత్రి | వృషభ వాహనము | కాణిపాకం, సంతపల్లె,మారేడుపల్లె,<br>ముదిగోళం, చిత్తూరు, శాలివాహన వంశస్థులు. |
| 13-09-2024 | శుక్రవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>గజ వాహనము (ఏనుగు) | కాణిపాకం వన్నియ నాయకర్ వంశస్థులు. |
| 14-09-2024 | శనివారము | పగలు | అభిషేకం | దేవస్థానం వారిచే |
| | | | **రథోత్సవము** | 1. కీ॥శే॥ కె. ఎత్తిరాజులు నాయుడు, కాకర్లవారిపల్లె వారి జ్ఞాపకార్థం వారి కుమార్తె శ్రీమతి కె. మీనాకుమారి, W/O కీ॥శే॥ యన్. శివప్రసాద్ నాయుడు<br>2. శ్రీ కె. పూర్ణచంద్రారెడ్డి, Ex-VM కాణిపాకం<br>3. కీ॥శే॥ కె. చంద్రశేఖర్ రెడ్డి, Ex-VM వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ కె. హరిప్రసాద్ రెడ్డి, కాణిపాకం<br>మండపడి వినియోగం - గంగుండ్ర మండపం వద్ద జరుపబడును. |
| 15-09-2024 | ఆదివారము | పగలు | భిక్షాండి | దేవస్థానం వారిచే |
| | | పగలు<br>రాత్రి | అభిషేకం<br>తిరుకళ్యాణము | కాణిపాకం, తిరువణంపల్లె, వణిగ వంశస్థులు |
| | | పగలు<br>రాత్రి | అభిషేకం<br>అశ్వ వాహనము (గుఱ్ఱము) | 44 బొమ్మసముద్రం, తిరువణం పల్లె, చింతమాకులపల్లె,<br>కారకాంపల్లె, గ్రామాదుల గోనుగుంట బలిజ వంశస్థులు |
| 16-09-2024 | సోమవారము | సాయంత్రం | ధ్వజావరోహణము | దేవస్థానం వారిచే |
| | | | అభిషేకం, వడాయత్తు ఉత్సవము | కీ॥శే॥ గాలి ఉమాపతి నాయుడు, కాకర్లవారిపల్లె<br>జ్ఞాపకార్థం వారి కుమార్తె శ్రీమతి యమ్. సుజాత |
| | | రాత్రి | ఏకాంతసేవ | కీ॥శే॥ కె. సోమశేఖర్ రెడ్డి వారి జ్ఞాపకార్థం వారి<br>కుమారులు, కాణిపాకం. |

## ప్రత్యేక ఉత్సవములు

| | | | | |
|---|---|---|---|---|
| 17-09-2024 | మంగళవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>అధికార నంది వాహనము | కాణిపాకం వళ్ళువర్ వంశస్థులు |
| 18-09-2024 | బుధవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>రావణబ్రహ్మ వాహనము | పుణ్యసముద్రం, లక్ష్మాంబపురం, సంతపల్లె<br>ద్వారకాపురం, కురప్పల్లి, సిద్దంపల్లె,<br>ముద్దు రామాపురం గ్రామస్థులు |
| 19-09-2024 | గురువారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>యాళి వాహనము | శ్రీ ఎ. నరసింహారెడ్డి & సన్స్, అగరంపల్లె<br>శ్రీ పి. సుబ్బారెడ్డి & సన్స్, చినకాంపల్లె<br>మరియు దేవస్థానం వారిచే |
| 20-09-2024 | శుక్రవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>విమానోత్సవము | కీ॥శే॥ కె. రామకృష్ణపిళ్ళై వారి కుమారుడు<br>శ్రీ కె.ఆర్. గణపతి మరియు కుటుంబ సభ్యులు, ఐరాల<br>మరియు దేవస్థానం వారిచే |

| | | | | |
|---|---|---|---|---|
| 21-09-2024 | శనివారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>పుష్ప పల్లకి సేవ | శ్రీమతి కె. భాగ్యలక్ష్మమ్మ, చిగరపల్లె.<br>కీ॥శే॥ ఎన్. దామోదరనాయుడు మరియు<br>కుటుంబ సభ్యులు, కాకర్లవారిపల్లె.<br>శ్రీ కె. మోహన్ నాయుడు & బ్రదర్స్, తిరువణంపల్లె.<br>శ్రీ వి.టి. రాజన్ & బ్రదర్స్, తిరువణంపల్లె.<br>శ్రీ ఎమ్. రామనాథం నాయుడు, తిరువణంపల్లె.<br>కీ॥శే॥ ఎమ్. రాజారెడ్డి, అగరంపల్లె.<br>కీ॥శే॥ జి. క్రిష్ణమనాయుడు & సన్స్, అడపగుండ్లపల్లె.<br>శ్రీ ఎ. నరసింహారెడ్డి & సన్స్, అగరంపల్లె.<br>కీ॥శే॥ శ్రీ యం. శ్రీరాములు రెడ్డి, అగరంపల్లె.<br>శ్రీ యం. బాలక్రిష్ణా రెడ్డి & కో, చిత్తూరు.<br>శ్రీ జి. శేషయ్యనాయుడు & సన్స్, చిత్తూరు<br>శ్రీ బి. కుమరేంద్ర చౌదరి, సి.ఎ., చిత్తూరు.<br>శ్రీ ఎమ్. మనోహర్ నాయుడు & బ్రదర్స్, అడపగుండ్లపల్లె<br>శ్రీ జి. ఆంజనేయులు నాయుడు & సన్స్, చింతగుంపలపల్లె |
| 22-09-2024 | ఆదివారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>కామధేను వాహనము | కాణిపాకం నాయిబ్రాహ్మణ వంశస్థులు |
| 23-09-2024 | సోమవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>సూర్యప్రభ వాహనము | కీ॥శే॥ శ్రీమతి సి. రాజమ్మ & కీ॥శే॥ సి. రాజశేఖర్ నాయుడు<br>గార్ల కుమారులు శ్రీ సి. ఇంద్రసేన నాయుడు<br>& శ్రీ సి.లక్ష్మీపతి నాయుడు , 44 బొమ్మ సముద్రం |
| 24-09-2024 | మంగళవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>చంద్రప్రభ వాహనము | కాణిపాకం, చినకాంపల్లె, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, తిరువణంపల్లె,<br>44 బొమ్మసముద్రం, అగరంపల్లె, పుణ్యసముద్రం, ఎగువ మారేడుపల్లె,<br>దిగువ మారేడుపల్లె, సంతపల్లె, ఉత్తరబ్రాహ్మణపల్లె<br>మరియు కారకాంపల్లె గ్రామాదుల హరిజన వంశస్థులు |
| 25-09-2024 | బుధవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>కల్పవృక్ష వాహనము | దేవస్థానం కార్యనిర్వహణాధికారి<br>అర్చకులు, వేదపండితులు<br>మరియు దేవస్థాన సిబ్బందిచే జరుపబడును |
| 26-09-2024 | గురువారం | పగలు<br>రాత్రి | అభిషేకం<br>పూలంగి సేవ | కీ॥శే॥ రాజమాణిక్యం నాయుడు & సన్స్, వేలూరు<br>శ్రీ కె. రాధాకృష్ణన్, కాణిపాకం |
| 27-09-2024 | శుక్రవారము | పగలు<br>రాత్రి | అభిషేకం<br>తెప్పోత్సవం | కీ॥శే॥ శ్రీ గాలి పుండరీక నాయుడు, కాకర్లవారిపల్లె<br>కీ॥శే॥ శ్రీ ఆర్. శేషాద్రి నాయుడు & బ్రదర్స్, కాకర్లవారిపల్లె<br>కీ॥శే॥ శ్రీ జి. హనుమంతు నాయుడు వారి కుమారులు, అడుపగుండ్లపల్లె<br>కీ॥శే॥ శ్రీ యం. రామక్రిష్ణారెడ్డి వారి కుమారుడు శ్రీ యం.జగన్నాథ రెడ్డి, కాణిపాకం<br>కీ॥శే॥ శ్రీ గురజాల దామోదరనాయుడు, కొత్తపల్లె<br>కీ॥శే॥ చల్లగుండ్ల దామోదరనాయుడు వారి కుమారులు, కాకర్లవారిపల్లె<br>శ్రీ గురజాల ఆనంద నాయుడు, అండ్ బ్రదర్స్, దిగువ మారేడు పల్లె<br>శ్రీ లంకిపల్లి మోహన్‌బాబు, 44 బొమ్మసముద్రం |

గమనిక :

1. **07-09-2024** నుండి **27-09-2024** వరకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ కాలమందు యాగశాలఖర్చులు బేరి మంగమ్మ ఛారిటీ మరియు దేవస్థానము వారిచే నిర్వహణ.
2. **07-09-2024** నుండి **27-09-2024** వరకు దేవస్థానము నందు అభిషేకములు, ప్రమాణములు రద్దు చేయడమైనది. పై బ్రహ్మోత్సవ కాలమందు గణపతి హోమములు, సర్పదోష పూజలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసము, నామకరణము శ్రీ మణికంఠేశ్వర స్వామి ఆలయము నందు జరుపబడును. ఉభయదారుల అభిషేకము అనంతరము స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దర్శనమునకు అనుమతించుట జరుగును.
3. భక్తులు శ్రీ స్వామివారికి ముడుపులు, కానుకలు చెల్లించదలచిన వారు దేవస్థానము హుండీలలో సమర్పించవలెను. లేదా దేవస్థానము విరాళ కేంద్రములందు చెల్లించి రశీదు పొందవలెను.
4. గణేశ మండల దీక్ష మాలాధారణలు దినము: 18-08-2024 నుండి ప్రారంభమగును.
5. తేది: 07-09-2024 నుండి 27-09-2024 వరకు దేవస్థానములో జరుగు అన్ని ఉత్సవములను kanipakaofficial_youtube ద్వారా వీక్షించవచ్చును. కార్యాలయ ఫోన్ నెంబరు: 08573-281540, 281747

**గణేశ మాలధారణ / గణేశ దీక్ష :** "స్వయంభు" శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి క్షేత్రంలో ప్రప్రథమంగా 2005 సం॥ లో వినాయక చవితి రోజున ప్రారంభించబడినవి.
2024వ సం॥ **వినాయక మాలాధారణలు** అర్థ మండల దీక్ష తేది. 07-09-2024 న దీక్ష ప్రారంభించబడుచున్నవి.
వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ల నందు సంప్రదించవచ్చును.
ఫోన్ : (యస్.టి.డి. : 08573) విచారణ కార్యాలయం : 281540, 281747





# ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమములు



ప్రతి రోజు ఉదయం 10-00 గం॥ల నుండి ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమములు మరియు సాంస్కృతిక కార్యక్రమములు జరుపబడును.

**శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవముల సందర్భంగా స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవకాల నిత్యాన్నదాన ట్రస్టు వారిచే 21 రోజులు అనగా తేది: 07-09-2024 నుండి 27-09-2024 వరకు అన్నదాన కార్యక్రమములు జరుపబడును**



## సంకటహర గణపతి వ్రతం



సంకటహర చతుర్థి-ప్రతినెలా పౌర్ణమి తరువాత వచ్చే చవితి.

1. సంకట అనగా - "కష్టములు" 2. హర అనగా - "నశింపచేయునది" 3.చతుర్థి అనగా - "4వ తిథి"

విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతికరమైన తిథి కావున ఆ పర్వదినమున విద్య, ఉద్యోగం, వ్యాపారం, వ్యవసాయం, వివాహం, ఆరోగ్యం తదితర విషయములలో కలుగునటువంటి ఒడిదుడుకులను అధిగమించుటకు ఈ సంకటహర చతుర్థి వ్రతమును పురాణములలో మహర్షులు తెలియజేసి యున్నారు. అటువంటి ఈ వ్రతమును వినాయకుడే స్వయంగా వెలసిన కాణిపాకం క్షేత్రంలో చేసుకొనుట రెట్టింపు ఫలితములనిచ్చును.

**"విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు, మోక్షార్థులకు మోక్షము లభించును"**

కావున భక్తాదులందరూ "స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి క్షేత్రమైన" కాణిపాకం నందు సంకటహర చతుర్థి రోజున వ్రతమును చేసుకొని, సంకటహర గణపతి స్తోత్రము పారాయణం చేస్తే సుఖసంతోషములు పొందుతారు.

## దేవస్థానము నందుఈ క్రింది తెలిపిన శాశ్వత స్కీములు ప్రవేశపెట్టడమైనది.

1. శాశ్వత ఉచిత ప్రసాద స్కీమురూ.1,116/-లు ఆపైన ఎంతైనా
2. శాశ్వత నిత్యాన్నదాన పథకము రూ. 1,116/- లు ఆపైన ఎంతైనా
3. శాశ్వత గణపతి హోమము రూ. 10,000/- లు (10 సంవత్సరములు మాత్రమే)
4. శాశ్వత అభిషేకము రూ. 10,000/- లు (10 సంవత్సరములు మాత్రమే)
5. శాశ్వత నిత్యార్చన రూ. 2,500/- లు ( 10 సంవత్సరములు మాత్రమే)
6. శాశ్వత నిత్యపూజ రూ. 2,500/- లు (10 సంవత్సరములు మాత్రమే)
7. శాశ్వత కళ్యాణోత్సవము రూ. 15,116/- లు( 10 సంవత్సరములు మాత్రమే)
8. శాశ్వత ఊంజల్ సేవ రూ. 7,500/- లు ( 10 సంవత్సరములు మాత్రమే)

పై స్కీములలో చేరగోరు భక్తులు ధనరూపేణా లేక డి.డి. ద్వారా గాని చెల్లించి,శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.
అన్ని విరాళములు కార్యనిర్వహణాధికారి శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం, కాణిపాకం అనే చిరునామాకు పంపవలెను

## స్వామి వారి ఆర్జిత సేవల వివరములు

**1. సుప్రభాతము, బిందె తీర్థము అభిషేకము — రూ॥ 750/-**

- ఈ సేవ వలన ఫలితం : అఖిలలోకములను, అఖిలభక్త జనులను తన కరుణా దృష్టితో నిరంతరం రక్షించు స్వామికి బ్రాహ్మీ ముహూర్తమున సుప్రభాతం చెప్పుచూ మేల్కొలుపుట శ్రీ స్వామివారిని మొదటి దర్శనం చేసుకోవడం ఒక గొప్ప అనుభూతి అది స్వయంగా దర్శిస్తేనే తెలుస్తుంది. సుప్రభాత సేవలో పాల్గొనండి. శ్రీ స్వామివారి మొదటి దర్శనం చేసుకోండి. శ్రీ స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులుకండి.

**2. ప్రత్యేక అభిషేకము — రూ॥700/-**

- ఈ సేవ వలన ఫలితం : భగవంతుడు అభిషేక ప్రియుడు. భక్తవత్సలుడైన శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకుని సన్నిధిలో స్వామివారికి చేయు వివిధ రకములైన అభిషేకములు అలంకారములు ఎంతో ప్రాచుర్యము పొందినవి. భక్తులమదిలోని కోర్కెలను భగవంతునికి నివేదిస్తూ భక్తుడు యథాశక్తిగా స్వామివారికి చేయు అభిషేకము అత్యంత ఫలదాయకము. భక్తులు ఇహపర సౌఖ్యములను పొందుటకు, ప్రాపంచిక కష్టములను దాటుటకు స్వామివారికి చేయు అభిషేకములే వారధులైయున్నవి. సార్థకనామధేయుడైన వరసిద్ధి వినాయకుని మనసారా ప్రార్థించి అభిషేకములో పాల్గొను భక్తులు ధన్యులు. మరో విశేషం ఏమనగా సంతానం లేనివారు, డాక్టరు కూడా పిల్లలు పుట్టరని నిర్ధారింపబడిన దంపతులు ఈ దివ్యక్షేత్రంలో నిర్ణయించిన కాలం 11 రోజులు కాని 21 రోజులు కాని అత్యంత నియమనిష్ఠలతో స్వామివారిని ప్రార్థించిన మీదట వారికి సంతాన ప్రాప్తి కలిగినసందర్భాలు అనేకములున్నాయి.

**3. గణపతి హోమము — రూ॥ 1,000/-**

- ఈ సేవ వలన ఫలితం : " కలౌ చండీ వినాయకౌ" అంటే ఈ కలియుగమున పిలవగానే పలికే దేవతలు - చండీ (దుర్గా) మరియు గణపతి. మన దైనందిన జీవితంలో ఎన్నో విఘ్నములు ప్రతి పనికి పోటి. ఏదో ఒక ఆటంకం. అన్ని విఘ్నములను అధిగమించాలంటే మనం గణపతిని అగ్నియుక్తంగా పూజించాలి. అంటే హోమం చేసుకోవాలి. భక్తులసౌకర్యార్థం దేవస్థానం వారు హోమానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసారు. శ్రీ స్వామివారి సన్నిధిలో గణపతి హోమం చేసుకొని మీకు కలిగే విఘ్నములను తొలగించుకోండి. సకలశుభాలను పొందండి.

### 4. ప్రత్యేక గణపతి హోమం — రూ॥ 2,000/-

- ఈ సేవ వలన ఫలితం : " కలౌ చండీ వినాయకౌ" అంటే ఈ కలియుగమున పిలవగానే పలికే దేవతలు - చండీ (దుర్గా) మరియు గణపతి. మన దైనందిన జీవితంలో ఎన్నో విఘ్నములు ప్రతి పనికి పోటి. ఏదో ఒక ఆటంకం. అన్ని విఘ్నములను అధిగమించా లంటే మనం గణపతిని అగ్నియుక్తంగా పూజించాలి.అంటే హోమం చేసుకోవాలి. భక్తులసౌకర్యార్థం దేవస్థానం వారు హోమానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసారు. శ్రీ స్వామివారి సన్నిధిలో గణపతి హోమం చేసుకొని మీకు కలిగే విఘ్నములను తొలగించుకోండి. సకలశుభాలను పొందండి.

### 5. గణపతి మోదక పూజ — రూ॥ 300/-

- ఈ సేవ వలన ఫలితం : శ్రీ గణేశ పురాణంలో, సహస్రనామములో " మోదక ప్రియాయనమః" అని చెప్పబడింది. మోదకం అంటే (కుడుములు) అని అర్థం. హిందువులు ఏ శుభకార్యం చేయాలన్నా ముందుగా వినాయకుడికి కుడుములు నైవేద్యం పెట్టడం పరిపాటి భక్తులకు ఇబ్బంది కలగకుండా దేవస్థానం వారే కుడుములు చేయించి ఇస్తారు. పూజసామాగ్రి వారే సమకూరుస్తారు. భక్తులు ఈ సేవలో పాల్గొని వారి అనుగ్రహమునకు పాత్రులకాగలరని కోరుతున్నాము.

### 6. షోడష గణపతి పూజ — రూ॥ 500/-

- ఈ సేవ వలన ఫలితం : మొత్తం గణపతి అవతారములు 32 విధాలు. వాటిలో 16 అవతారములు ఈ పూజకు ఉపయోగిస్తున్నాము. (ఉదాహరణకు) విజయ గణపతి, శక్తిగణపతి, నృత్యగణపతి. ఈ విధంగా 16 గణపతులను ఆవాహన చేసి అర్చన చేసి ప్రసాదములను అందజేస్తారు. ఒక గణపతిని పూజిస్తేనే అన్ని విఘ్నములు తొలిగితే 16 గణపతులను పూజించి వారి అనుగ్రహము కలిగితే, ఊహకు అందని ఆనందం సౌభాగ్యం కలుగుతాయి.

### 7. సంకటహర గణపతి వ్రతం — రూ॥ 350/-

- ఈ సేవ వలన ఫలితం : గణేశ పురాణములో ఈ వ్రతమునకు విశేష స్థానం కల్పించారు.ఈ వ్రతమును శ్రీకృష్ణుడు, బ్రహ్మ మొదలగు వారు ఆచరించారు. సంతానం కొరకు, వ్యాపారం అభివృద్ధి కొరకు, సకలవిఘ్నములు తొలగుట కొరకు ముఖ్యముగా కోర్టు వ్యవహారములలో జయం కలగడం కొరకు ఈ వ్రతము ఆచరించవచ్చును.

### 8. నవగ్రహ శాంతి (నవగ్రహములకు) — రూ॥ 116/-

- ఈ సేవ వలన ఫలితం : జాతకం వలన గాని గోచారం వలన గాని ఉన్న నవగ్రహ దోషము మరియు పిల్ల లు గండ నక్షత్రములలో జన్మించిన దోషమును ఏలినాటి శని దోషములు ఇవన్నీ నవగ్రహ శాంతి చేయడం వలన తొలగిపోతాయి.

### 9. పవళింపు సేవ (ఏకాంతసేవ) — రూ॥ 150/-

- ఈ సేవ వలన ఫలితం : ఈ సేవలో శ్రీ స్వామివారిని అమ్మవార్లను అద్దాలమండపము వద్ద ఉంచి ఉదయం నుంచి సకలభక్తులకోర్కెలు తీర్చి అలసిన శ్రీ స్వామికి విశ్రాంతి ఇవ్వడం. ఈ సేవను నూతన దంపతులు, సంతానం కావలసిన వారు భార్యభర్తల అన్యోన్యత లేకుండా మనస్పర్థలు ఉన్నవారు చేస్తే సంతానం కలిగి అన్యోన్యంగా కలసి సుఖసంతోషములతో ఉంటారు.

### 10. నిత్యకళ్యాణోత్సవం — రూ॥ 1,116/-

- ఈ సేవ వలన ఫలితం : వివాహం కాని స్త్రీ-పురుషులకు కుజ దోషం ఉన్నవారికి ఈ కళ్యాణోత్సవం ఎంతో మేలు చేస్తుంది. తొందరగా వివాహం జరుగుతుంది. సకలశుభాలు కలుగుతాయి.

### 11. ఊంజల్ సేవ — రూ॥ 250/-

- ఈ సేవ వలన ఫలితం : ఈ సేవలో టిక్కెట్ తీసుకొన్న భక్తులు శ్రీ స్వామివారిని తమ భుజములపై ఉంచుకొని ఆలయ ప్రదక్షణం చేసి ఈ శ్రీ స్వామి వారిని ఊయలలో ఉంచి ఊపే పూజా కార్యక్రమములను చూసి తరించవచ్చును.

### 12. క్షీరాభిషేకం (పాలు) — రూ॥ 200/-

- ఈ సేవ వలన ఫలితం : ఈ సేవ వలన మన జాతకములో గలదోషము తొలగి మన కీర్తిప్రతిష్ఠలు పెరిగి మన వృత్తిలో అభివృద్ధి కలుగును.

### 13. మహాహారతి — రూ॥ 200/-

- ఈ సేవ వలన ఫలితం : ఈ సేవతో మనము శ్రీస్వామి వారిని కేవలం నెయ్యి దీపాల వెలుగులో దర్శించవచ్చును. ఇందువలన శ్రీ స్వామివారి ప్రసన్న దృష్టి మనపై కలిగి సర్వ సౌభాగ్యములు కలుగును.

### 14. సహస్రనామార్చన సేవ — రూ॥ 1,000/-

- ఈ సేవ వలన ఫలితం : "కలౌ నామ స్మరణాన్ముక్తి: అను శాస్త్ర వచనముచే కలియుగములో శ్రీ స్వామి వారి నామము (పేరు)ను ఒక సారి తలచుకుంటేనే ముక్తి కలుగుతుంది. అటువంటి శ్రీస్వామి వారి మూల విగ్రహమునకు వెయ్యి నామములతో (మన పేరు గోత్రములు చెప్పి) వివిధ రకముల పుష్పములతో అర్చన చేసుకుంటే మనకు సకల సంపదలు భోగ భాగ్యములు కలుగుతాయి.

### 15. ఉదయాస్తమయ సేవ — రూ॥ 1,00,000/-

- ఈ సేవ వలన ఫలితం : "ఆదౌ పూజ్యో గణాధిప" అనే వాక్య ముచే మనము ఏ పని ప్రారంభించినా మందుగా గణపతిని ఆరాధిస్తాము. అటు వంటి గణపతి స్వయంగా వెలసిన శ్రీ కాణిపాక క్షేత్రము నందు శ్రీ స్వామి వారికి ఉదయం నుండి రాత్రి వరకూ జరుగు ప్రతీ సేవలోనూ పాల్గొంటే మనకు జీవితాంతము వరకూ ఏ విఘ్నములు కలుగ కుండా శ్రీ స్వామి వారు మనలను అనుగ్రహిస్తారు.

గమనిక : పై తెలిపిన శ్రీ స్వామివారి సేవలలో పాల్గొని శ్రీ స్వామివార్ల కరుణా కృపాకటాక్షములు పొంది తరించగలరని ప్రార్థన.

### స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం, కాణిపాకం, గెస్ట్‌హౌస్ రూముల విరాళ పథకముల వివరములు

| | | | |
|---|---|---|---|
| 1.సింగిల్ రూమ్ (నాన్ ఏ.సి.)<br>Single Room (Non A/C) | : 6,50,000/- | 3. మాస్టర్ సూట్ (ఏ.సి.)<br>Master Suit ( A/C) | : 9,50,000/- |
| 2.సింగిల్ రూమ్ (ఏ.సి.)<br>Single Room ( A/C) | : 7,00,000/- | 4. వెయిటింగ్ హాల్<br>Waiting Hall | : 9,50,000/- |



# DEVELOPMENT WORKS - అభివృద్ధి కార్యక్రమములు

దేవస్థానము నందు క్రింద తెలిపిన భవన నిర్మాణములు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమములు చేపట్టుటకు నిర్ణయించడమైనది.



## ఆలయ పునర్నిర్మాణము

దేవస్థాన అభివృద్ధిలో భాగముగా ఆలయ పునర్నిర్మాణమకు 9 కోట్ల 6 లక్షల రూపాయలు విరాళము ఇచ్చిన దాతలు


**శ్రీమతి గాయత్రి దేవి & శ్రీ ఐకా రవి గారు**
బోస్టన్, మాసెచూసెట్స్, యు.యస్.ఎ

**శ్రీమతి జానకి & శ్రీ గుత్తికొండ శ్రీనివాస్ గారు**
టంపా, ఫ్లోరిడా, యు.యస్.ఎ




## నూతన లడ్డుపోటు మరియు పడితరం స్టోరు నిర్మించబడినది

దేవస్థాన అభివృద్ధిలో భాగముగా నూతన లడ్డు పోటు నిర్మాణము సుమారు 5 కోట్ల రూపాయలతో నిర్మించబడినది.




## స్వాగతం ఆర్చి గేటు నిర్మాణము

స్వాగత ద్వారము సుమారు 1.10 కోట్లతో నిర్మాణము జరుగుచున్నది.




## నూతన క్యూ కాంప్లెక్స్ భవనమునకు సంబంధించి నిర్మాణము

దేవస్థాన అభివృద్ధిలో భాగముగా భక్తుల సౌకర్యార్థం నూతన క్యూ కాంప్లెక్స్ సుమారు 24 కోట్లతో నిర్మాణమునకు అంచనా.




## నూతన బస్టాండు మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము

దేవస్థాన అభివృద్ధిలో భాగముగా బస్టాండు మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము అంచనా విలువ 16 కోట్లు.



## వినాయక సదన్ వసతి గదుల 2 మరియు 3వ అంతస్థుల నిర్మాణము

దేవస్థాన అభివృద్ధిలో భాగముగా వినాయక సదన్ వసతిగృహముపై మరొక రెండు అంతస్థులు సుమారు 12.12 కోట్లతో నిర్మాణము జరుగుచున్నది.



## నూతన అద్దాల మండపము నిర్మాణము

దేవస్థాన అభివృద్ధిలో భాగముగా నూతన అద్దాల మండపము నిర్మాణమునకు 1 కోటి రూపాయలు విరాళము ఇచ్చిన దాతలు

**శ్రీమతి రాధిక & శ్రీ ఆల్తూరు మహేష్ కుమార్ రెడ్డి గారు, హైదరాబాద్**

## భవన నిర్మాణదాతలకు కల్పించబడు సౌకర్యములు

కాటేజీలకు విరాళములిచ్చిన దాతలకు సంవత్సరంలో 40 రోజుల (బ్రహ్మోత్సవ కాలము మినహాయించి) ఉచిత వసతి కల్పించబడును మరియు సం॥లో ఒక్కరోజు శ్రీ స్వామివారి ఊంజల్ సేవలో ఉచితంగా పాల్గొనవచ్చును.

కాటేజీలకు విరాళములు అందించిన దాతల యొక్క పేర్లు, పూర్తి చిరునామాను దాతలకు కేటాయించిన రూముల వద్ద శిలాఫలకములపై ముద్రించబడును.

దాతలు తమ విరాళములను డి.డి. నగదు రూపములో " కార్యనిర్వహణాధికారి, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం, కాణిపాకం పేరున ఏదైన జాతీయ బ్యాంకు, కాణిపాకం లేక చిత్తూరు నందు చెల్లుబాటు అయ్యేటట్లు పంపగలరు.

పైన తెలిపిన అభివృద్ధి పనులకు వితరణ గల భక్తులు భూరి విరాళములనందించి దేవస్థానము అభివృద్ధిలో భాగస్వాములు కావాలని శ్రీ స్వామివారిని పూజించి, అర్చించి, తరించాలని ఇహపర సుఖసంతోషాలు పొందాలని ఆశిస్తున్నాము.



## శాశ్వత నిత్యాన్నదాన పథకం

శ్లో ॥ యత్ర శ్రీ వరసిద్దీశ : కాణిపాక పురేస్థిత :
తత్రాన్నదానం సుకృతం సర్వసౌభాగ్యకారక :

ప్రాణకోటికి మూలాధారం అన్నం. ఈ అన్నమే ప్రాణిగా ప్రభవిస్తుంది. అన్నం పరబ్రహ్మ స్వరూపం. " అన్నం ప్రాణం " ఇతీ శృతి. అన్ని దానములలో అన్నదానం మిన్న. అన్నదానంతో సరైనది మరొక్కటి లేదు. అన్నదానంతో పితృదేవతలు సంతోషిస్తారు. మరియ వారి ఆత్మకు శాంతి కలుగుతుంది.

పవిత్ర కాణిపాక క్షేత్రంలో స్వయంభువుగా వెలసిన స్వామి వారి సన్నిధానంలో అన్నదానం చేసి అనంతమైన ఫలాన్ని పొందండి జన్మతరింపజేసుకోండి. రూ. 1,00,116/- చెల్లించిన వారిని మహారాజపోషకులుగాను, రూ. 50,116/- చెల్లించిన వారిని రాజపోషకులుగాను, రూ. 25,116/- చెల్లించిన వారిని పోషకులుగాను మరియు రూ.5,116/- చెల్లించిన వారిని సాధారణ సభ్యులుగా గౌరవించబడుదురు.

**దాతలు చెల్లించు విరాళములకు సెక్షన్ 80(జి) ప్రకారము ఆదాయపు పన్ను మినహాయింపు కలదు.**



## గోసంరక్షణ పథకము

రూ. 1116/- ఆపైన విరాళములు చెల్లించే వారు దాతలు కార్యనిర్వహణాధికారి, గోసంరక్షణ పథకము, స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం పేరున చెక్ లేదా డి.డి.ల ద్వారా చెల్లించవచ్చును.

**గోపూజ టిక్కెట్ ధర రూ.250/-**

**మాన్యశ్రీ గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
**మాన్యశ్రీ గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు**, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు
**గౌ॥ శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు**, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు
**గౌ॥ శ్రీ నారా లోకేష్ గారు**, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ మంత్రివర్యులు
**గౌ॥ శ్రీ జి. శ్రీనివాసులు గారు**, అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్, చిత్తూరు
**గౌ॥ శ్రీ డి. ప్రసాద్‌రావు గారు**, పార్లమెంట్ సభ్యులు, చిత్తూరు
**గౌ॥ శ్రీ కంచర్ల శ్రీకాంత్ గారు**, శాసనమండలి సభ్యులు, చిత్తూరు
**గౌ॥ శ్రీ డా॥ సిపాయి సుబ్రమణ్యం గారు**, శాసనమండలి సభ్యులు, చిత్తూరు
**గౌ॥ శ్రీ పి. చంద్రశేఖర్ రెడ్డి గారు**, శాసనమండలి సభ్యులు, చిత్తూరు
**గౌ॥ శ్రీ కె.ఆర్.జె. భరత్ గారు**, శాసనమండలి సభ్యులు, చిత్తూరు
**గౌ॥ శ్రీ డా॥ కలికిరి మురళీ మోహన్ గారు**, శాసన సభ్యులు, పూతలపట్టు
**శ్రీ సి. మోహన్ గారు**, అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్, ఐరాల మండలం
**శ్రీమతి సుచిత్ర కన్నయ్య నాయుడు గారు**, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఐరాల మండలం
**శ్రీమతి యన్. లీలజ గారు**, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, కాణిపాకం.
**శ్రీ కె. యస్. శాంతిసాగర్ రెడ్డి గారు**, సర్పంచ్, గ్రామపంచాయతి, కాణిపాకం.

తమ సహాయ సహకారములు అందించగలరని ఆశిస్తున్నాము

**21 రోజుల బ్రహ్మోత్సవములు ప్రాంతీయ ఉభయదారులచే జరుపబడును**



**ముఖ్యగమనిక :** శ్రీ స్వామివారి 21 రోజుల బ్రహ్మోత్సవములకు సంబంధించిన 21 కేజీల బరువు గల మహాప్రసాదము బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును, కావున ఆసక్తి గల భక్తులు తేది. 27-09-2024 తెప్పోత్సవము రోజున రాత్రి 10.00 గం॥లకు ఆస్థాన మండపం నందు జరుగు బహిరంగ వేలము నందు పాల్గొని శ్రీస్వామి వారి మహాప్రసాదమును స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

**శ్రీ స్వామివారి సేవలో**

శ్రీమతి **కె. వాణి**, M.Sc., B.Ed.
కార్యనిర్వహణాధికారిణి మరియు డిప్యూటీ కమిషనర్

తమరాకను ఎదురుచూచు వారు :

**కాణిపాకం ఆలయ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు మరియు దేవస్థాన సిబ్బంది**